# హిందూసుందరి

శా॥ శ్రీసంభావితవాక్యసంపదలచేఁ-జెన్నొందిసాధ్వీజనో
ల్లాసంబేర్పడసేయుచున్విమలశీ-లంబొప్పఁగాహైదవీ
వ్యాసంగంబులవైరస్యత్తులెడపు-న్భాగ్యాఢ్యయై కాన, సం
తోసంబొందికొనుఁడుసుందరులుహిం-దూసుందరీరత్నమున్ ॥

☞ ఇదిప్రత్యేకము హిందూస్త్రీలకొఱకు మాసమునకొకసారి ప్రచురింపఁబడును

సంపుటము ౧ ) ౧౯౦౭ సం॥ జూన్ నెల ( సంచిక ౩


## The First Dispute Of A Wife.

## దంపతుల ప్రథమకలహము

---

నేను పెండ్లాడినభార్యనుగాని దాసినిగాను వివాహమాడుటవను భర్తకు దాసినగుదునా యేమి? *

లలితా! నీవు వెఱ్ఱిదానవా యేమి? ముసలిదానిని నామాటనించుకవినుము నీవిటువంటిమాటలనగూడదు *

అమ్మమ్మా! నేను నాభర్తకు విక్రయింపఁబడిన పరిచారికనేమో న్యాయముగాఁ చారించి నీవే చెప్పు! *

నీవునీపతియొక్క-పట్టపుదేవివిగృహలక్ష్మివే దాసివిగావు. *

అయితే ఆయన నన్ను గృహయజమానురాలినిగా నెంచి మన్నించి ప్రేమింపవలయునుగదా! అట్లుచేయక యిచ్చవచ్చినపనులన్నియు నన్ను చేయమనిన నేను జేయుదునా యేమి? *

నీవిపుడు మాటలాడు ధోరణినించుక నీపతివిన్నచో నాతనికినీయందలి ప్రేమ హెచ్చునా? *

హెచ్చు గాకున్న నాకేమి? అమ్మమ్మా యిదిమీకాలము కాదు ఇప్పటి

కాలములో వివాహము కాఁగానే మేముగృహిణీపదమున కస్వాతంత్రమ
గుదుమే కాని ధనమిచ్చికొన్న బానిసలము కాము మావంటిపత్నులు పు
రుషులయహంభావము నెంతమాత్రమును సహింపఁజాలరు? *

లలితా! నీవిదివఱకేమో చాతుర్యవతివని యనుకొనుచుంటినికాని
యిట్లువెఱ్ఱిబాగులదానవని నే నెన్నఁడును అనుకొనలేను. ఈ తెలివితక్కు
వతనమునకుఁదగిన ప్రాయశ్చిత్తమునను భవింపకపోవు ఇప్పటితగవులోని
తప్పంతయు నామనుమని దేనా? లేకనీదేమైనను న్నదా? నీకునీస్వాతంత్ర్య
మెలిసినంతచక్కఁగా నీకర్తవ్యము తెలిసియుండిన నెంతచక్కఁగానుం
కర్తవ్యము నెఱిఁగినవారిట్టిపలుకు లెన్నఁడును బలుకరు నీపెనిమిటి
స్వభావుఁడయినను నీవునీశాంతస్వభావమువలన నాతనితామసవృ
త్తిమాన్పఁ బ్రయత్నింపవలెను. నిన్నాఁడవమానించుట నాకునునసహ్య
తమే కాని ప్రథమమున నీవేమియున నాతనికి గోపము తెప్పించునట్టి మా
టలనకుండినచో నీవిట్లుకోపగించునంతటి తగవేకాకయుండును ఇందువ
లన మొదటియపరాధము నీదేయని తోఁచెడిని. *

నా మాటవిను ఈదినమునందు నేను నీకగ్గఱకురానిశ్చయించుకుంటినిగ
దా దీనినివినియూరకుండక నన్ను తనతోఁగూడి నాటకశాలకురమ్మని యా
యనబలవంతమేల చేయవలెను? నేనొకసారినిశ్చయించిన కార్యము నీవలి
సూర్యుఁడావలఁబొడచినను విడుచుదానను గాననుసంగతి నీకు దెలిసినదే? *

నరే కాని నీభర్తస్వభావము నీస్వభావమువంటిదేనైయుండును. గాన
నిట్టిసమయములయందు మీరిరువురును మీమీస్వాతంత్ర్యములను హె
చ్చింపుచుండినచో కలహముముదిరి గృహమొక యరణ్యమగువలెనుండి
దుఃఖప్రదమగును ఇందువలన మీలోనెవరైన నించుక మెత్తబడి రెండవ
వారిమాటనే సాగనిచ్చుచుండినచో వారును నొకప్పుడు మీనిశ్చయము
నకు విఘ్నము కలిగింపకుందురు అట్లులొంగవలసినవారిలో నీవే మొదటి

దాసవైన నీకేమిలోపము? *

నీవు నాదానవని నేనీమాటలను నీతో జెప్పుకుంటిని అందుకు నీవు నాకు సమాధానము చెప్పి యోగార్చుటకు మారునన్నే చీవాట్లు పెట్టమొదలు పెట్టితివి. నాయదృష్టమేయిట్టిది ఎవ్వరును నాకనుకూలముగా మాటలాడరు అని లలిత యేడువనారంభించెను. *

నాటకగృహమున కరిగియచట నాటకమును జూచుచున్న నారాయణరావు మనస్సంతయు స్థిమితము లేకయుండెను. అచట జరుగుచుండిన నాటక మధికమనోరంజకమయ్యు నాయన మనము నాకర్షింపజాలకుండెను నారాయణరావు భార్యతో గలసి కాపురము చేయనారంభించి రెండు నెలలే యాయెను ఆయన పట్టపరీక్షయందు కృతార్థుడయినపిదప రాజమహేంద్రవరమునందు నెలకు నూరురూపాయల వేతనము గల యుద్యోగములో ప్రవేశించెను ఆయన తండ్రిగారును గొప్పవాడయి విశేష ధనమును సంపాదించి యుంచినందున జీతము కాక వారికి వేలుగాకొంత ధనము సంవత్సరమునకు వచ్చుచుండెను. నారాయణరావుగారియింట నొకవంటబ్రాహ్మణుడును నొక పనివాడునునుండిరి. కావున లలితకే పనియును లేక సుఖముగానుండి యింటి వ్యవస్థను జక్కబెట్టుచుట పతితో గలసి ముచ్చటించుట యే పనిగానుండెను. ఇంత సౌఖ్యము కలిగియుండినను ప్రతిదినమును నాటయేజరుగవలెనని తలంచు బాలస్వభావము గల లలితవలన నామెకుగాని యామె భర్తయగు నారాయణరావునకుగాని యానందము కలుగకుండెను. ఆనూతన దంపతులిరువురును గలసి నాటకమును జూడవలెనని వారికనేకదినములనుండి యిచ్ఛయుండెను ఈసమయమునందొక నాటకసమాజము వారాగ్రామమునకు వచ్చి యుత్తమములనబడు తమ నాటకములవలన విశేష ధనము నార్జించుచుండిరి. మిత్రుల యాలోచనము వలన నారాయ

ణరావాదినమున నాటకముచూడనిశ్చయించి తనుభార్యాసహితుఁడునై వచ్చెదనని వారివారిభార్యలను వారుకూడఁ దీసికొని వచ్చునటుల నేర్పాటుచేసినవారలతోఁ జెప్పిముందరికుర్చీలటికెట్లురెండు తీసికొనియా సంగతి తానకస్మాత్తుగాఁజెప్పినచోఁ దనభార్యకి శేషయానందపరవశయగుననితలఁచి యుప్పొంగుచు నింటికివచ్చెను. అట్లువచ్చినారాయణరావు నేఁడొకక్రొత్త నాటకమునుజూడఁబోవలెనుగానఁ ద్వరగాభోజనప్రయత్నముచేయించుము ఈనాటకమునకు మనమిరువురము బోవలయునని సంతోషముగాభార్యకుఁజెప్పెను. *

లలిత(కోపముతో) నాటకముచూడబోవలయునా? ఎవరుపోవలయును అనివిసుగుకొనెను. *

అంతతో నారాయణరావునకుఁ గలసంతసమంతయు నడుగంటినతఁడొకవిధమైన విన్నదనముతోఁ మనమిద్దఱము పోవలయునని యనెను. *

లలిత' మీరొకరు చూడఁబొండు నేనురాను. అనివిదిలించెను. *

నారాయణరావు నీవురావలెను రాకతప్పదు నేఁడు మనకిరువురకైన ధనవ్యయముచేసి టికట్లు తెచ్చితిని' *

లలిత మీరొకరే చూడఁబొండు టికట్టుకొనునప్పుడు నన్నడిగితిరా? నేఁడు నేనువచ్చుటకు వీలులేదు. వేఱొకస్థలమునకుఁ బోవలెను. *

నారాయణరావు నీవన్నదినిజమే కాని మిగుల నేను టికట్లుతీసికొంటిని గాన నీవుతప్పక నాతో రావలెను. పోవలసినస్థలమునకు రేపుపోవచ్చును. *

లలిత' నేనుమీతో రాను నేననుకొనినచోటికే పోయెదను. *

నారాయణరావు కోపముచేత కన్నులెఱ్ఱఁబడ ఇదివట్టిమూర్ఖతయనెను. లలిత మొగము చిట్లించుకొని నాయిష్టము. *

నారాయణరావు మరల శాంతమున వలంబించి భార్యనుజూచి నేను జేసిన యీపనిఁజూచి నీవధి సంతోషమునుబొందెదవనితలఁచితిని నాటకము త్వర గానాడఁ బ్రారంభింతురు నీవును త్వరగా భోజనము చేసినాతో వచ్చుటకు సిద్ధము గుము నా స్నేహితులు సహితము భార్యలతోఁ గలసి యచ్చటికి వచ్చెదరు. అనెను. *

లలిత మీయిష్టము నెరవేర్చుట నా చేతకాదు కేవలము మీయిష్టప్రకారమే నడుచుటకు నేను మీబానిసను గాను. *

భార్యయొక్క యీమాటలను విన్నతోడనే నారాయణరావునకు బట్ట జాలని కోపము వచ్చెను అంతనాతఁడు దిగ్గున లేచి దుస్తులను దొడగికొని యానాటకగృహమువైపునకు నరిగెను. భర్త యిల్లు వెడలినతోడనే లలితయు శాంతిహీనమగు మనముతో లేచి యాగ్రామమునందే యున్నతన ముత్తవయింటికి నరిగెను అచటనామె ముత్తవతో నాడిన సంభాషణ యీకథకుఁ బ్రారంభమున నే వ్రాసితిని. *

ముత్తవతల్లి మాటలవలన లలితకుఁ గలిగిన దఃఖావేశము కొంత తగ్గిన పిదప నామెను జూచి ముత్తవయిట్లనియె లలితా! నేఁడు జరిగిన సంగతి నీకంతగొప్పదిగా గానఁబడకుండెవచ్చును. కాని యిదే నీకొక గొప్పదుఃఖమునకుఁ గారణమగునేమో? ఎవరియపరాధమయినను నట్టిపరిణామమువలన నిరువురి సుఖమునకును నాశము కలుగును ఇటువంటి యల్పకారణములవలనఁ గొన్ని సంసారము లెటులఁ గూలెనో నీవెఱుఁగుదువా? సంసారములారియమిత నష్టము గలిగెనుసుమా? *

అని చెప్పునప్పటికా ముసలి పార్వతమ్మకు దుఃఖము చేఁ గన్నులనీరు నిండెను వానిని తుడుచుకొనియామె. *

అమ్మాలలితా! పూర్వము నీవంటి యొకకచ్చెపిల్లయుండెను దాని పెని

మిటి సుగుణసంపదయు దృఢనిశ్చయమునుగలవాఁడు ఆదంపతులిరువురు ను మొదటఁగొంత కాలమన్యోన్యముగానుండిరి. భార్యమాటయనిననాతఁడు అడుగుదాటక మిగులగౌరవింపుచుండెను కాని యామె మాత్రమాతఁడు చెప్పినదంతయుఁ జేయుచుండుటచేతనగౌరవము హెచ్చుటకుమార్గమనితలఁచి యట్లువర్తింపఁగాఁదుదకు _____. అనియాముసలమ్మదుఃఖముచేత నోటమాటరాక కొంతతడవుండి దుఃఖమునడఁచుకొనియిట్లనియె *

తుదకొకసారియాతనికి నామెయవిధేయతవలన విసుగు కలిగి కోపము వచ్చిదేశాంతరముపోయెను వారిరువురికిని మరలనొకరినొకరు చూచుకొను భాగ్యమే కలుగపోయెను. *

తుదవాక్యమునుచ్చరించునపుడా ముసలమ్మయధికదుఃఖాతిరేకమువలన గద్గదకంఠయయ్యెను. *

ఈసంగతివినినప్పటినుండియు లలితమనమునందనేక విచారతరంగములురా నారంభించెను అపుడామె పార్వతమ్మతో నాదంపతులాజన్మమున నొండొరులను జూచుకొలేదా? అనెను పార్వతమ్మగంభీరముద్రతో లేదు వారెన్నఁడు నొకరినొకరు కనుగొనలేదు. *

లలిత వారెందుకు జూచుకొనలేదు? *

పార్వతమ్మ తగవుజరిగినదినమునందాయన విరక్తిచేత నింటనిలువక కోపావేశముచేఁ బరదేశమునకేగ నెంచిబయలుదేరి కాశికిఁబోయెను అందుపై నాతనిభార్యకు మిగులపశ్చాత్తాపముగలిగెను గాని పనిమిగిలినపిదపఁ బశ్చాత్తాపమువలన లాభములేకయ్యెను. కాననామెజన్మమంతయు దుఃఖింపుచుండెను *

అని పార్వతమ్మ దుఃఖము నాపుకొనలేక వెక్కి వెక్కి యేడువసాగెనుఆమెకన్నీరు వరదలై పాఱఁజొచ్చెను దీనినివిని లలితకు భయమువలన దే

హాముకంపమెత్తసాగెను మొగము వెలవెలంబాఱెను తొట్రుపాటుతో ముత్తువనుగని అమ్మమ్మా నీవుచెప్పిన యీకథనిజమైనదా యనియడిగెను*

పార్వతమ్మనిజమయినసంగతినే నీకుఁజెప్పితిని అట్టిదౌర్భాగ్యురాలగు స్త్రీనినేనే. తత్పూర్వమొక యాడుపిల్లకలిగియుండినందున నేడునిన్నుగనినీ కీసంగతినిఁ జెప్పుభాగ్యముకంటిని అప్పటిమాకలహమును నిక్లేశకారణము యినదియే కాన నీవునానిజానుభవమునువిని తెలివితెచ్చుకొని నేడిందుల కై యాతనిని వేడుకొని ముందెప్పుడిట్లు చేయననిచెప్పుకొనుము నీవునీభర్త చెప్పినపనినిఁ జేయతత్పరురాలవై యుండినచో నాతఁడును నీమాటను విని నిన్నుగౌరవించును మనయితరులను మన్నింపనిచో వారుమాత్రము మననేల మన్నింపనెంతురు. *

లలితభీతల్లిఅమ్మమ్మా! నాభర్తనేటినుండియేనాకుదర్శనమియ్యకుండు నేమో! *

పార్వతమ్మ నీవింతభయపడనక్కరలేదు నీపెనిమిటి తప్పకవచ్చును ప్రథమకలహమునందే సంసారమును విడుచుచుండువారు బహు కొద్దిమంది కాని యిదేప్రకారము కలహములింకను జరుగుచుండినచో నొకదినమంత పని కాకమానదు.. ఇట్లు కాకుండుటకై కదానేను నీకింతగా బోధించినది. నామనుమఁడింటికివచ్చినతోడనె నీవాతనినిక్షమింపవేడుకొ నుము నీవునాయొద్దకురాక యతఁడు చెప్పినమాటవినియుండిన నెంతబా గుండును. *

లలిత నీవన్నమాటనిజమే నేడునేనేతగవునకు మూలమునైతిని ఇఁక ముందెప్పుడు నేనిట్లుచేయను. *

భర్తపరదేశమునకేగునేమోయను భీతిమనము నందుద్భవించినపిద ప లలిత మనసెంతమాత్రముస్థిమితము లేకయుండెను. ముత్తువచెప్ప స

మాధానములవలన నైనను శాంతికలుగ లేదు ఆభయంకరవిచారమువలన నామె దుఃఖమినుమడించి కన్నులనుండి యశ్రురూపముగా వెలువడసా గెను. అంతనామె యాయర్ధరాత్రమునందు బయలుదేరి తనయింటికివచ్చి భర్తరాక కెదురుచూచుచుండెను. అప్పుడు లలితకు క్షణమొక యేడుగాతో చుచుండెను ఆ మగడియగడియకు బైటిద్వారము తెరచి యిటునటుచూ చి నిరాశను జెంది లోనికిఁబోవుచుండెను. *

అచట నారాయణరావు నాటకశాలలోఁగూర్చుండెను గాని యానా టకము చూచుటయందాతనికి నుత్సాహములేకయుండుటవలన నదినీరస ముగాఁదోచెను అతఁడు తనమనమునందిట్లుచింతించెను నేను నాభార్యపై నింతయధికప్రీతి కలవాఁడనై యుండినను నదినేనుజెప్పిన యీచిన్న మాటనైన విన(గూడదా? అనివితర్కించి యచటనుండిలేచి గోదావరియొ డ్డునకరిగెను గాని యచటిచల్లగాలివలనను నాతనికిఁ జిత్తశాంతికలుగలే దు. నేనిఁకగృహమున కరుగను. అచటికిఁబోయినందువలన లాభమేమి? *

ప్రతిమాట మీఁదనయిష్టప్రకారమే జరుగవలెనను భార్యతోఁగలసి జగడమాడనా? నేను నాభార్యను దీసుకొనివచ్చెదను గాన మీరును మీ సతులను గొనిరండని చెప్పినందుకుఁ దప్పకవారువారిపత్నులను దీసు కొని వచ్చిరి నేనుజెప్పినది తప్పకవిని నాతోఁగలసివచ్చుననుకొనిన నా భార్యయే నన్నిట్లవమానపఱచెను' ఇట్టిదానితోఁగలసి కాపురముచేయు టకంటె నిచటనే కొంతదవ్వుండి యెటకైనంబోయెద గాకయని నారా యణరావు విచారింపుచుండెను. *

ఇచటనుండి పతిరాక కెదురుచూచుచున్న లలితయు నాతఁడువచ్చుట నిశ్చయము కాదనితలఁచి తానునాటకగృహమున కరిగి భర్తవార్తనరయ నెంచెను గాని యిట్టిరాత్రిసమయమునందొంటరిగా నెటకేగుటకును దోచకుండెను తనపతితన్నువిడచిపోవునను విచారమువలన నామెమ

మునకు భ్రమకలుగుచుండెను నేఁడింటికివచ్చినచో నాయావచ్ఛక్తిని
వినియోగించి నాపతికోపమును శమింపఁజేసి మరలనెన్నఁడు నిట్టిప్రసంగ
ము రాకుండ గట్టుదిట్టములుచేసెదనని యామెతలఁచెను ఇంటనున్నపరి
చారకులనందఱిని యిదివఱకేయజమానుని వెదకుటకు నంపినందున తా
నుబోయి వెదకవలెనన్నచో దనకుదోడువచ్చువారు లేరైరి తుదకు విసి
గి యామెకొంచెము మంచముపై వ్రాలెను. *

అంతలోనామె కొకభయంకరమైన స్వప్నముకానఁబడెను. అప్పుడు
భీతిచే నదరుచునామె మేలుకొనియెను ఇంకను నారాయణరావు రాఁడ
య్యెను ఆయనరాకకు నాలస్యమయినకొలఁది లలితకు దుఃఖము విస్తరిల్లు
చుండెను అంతనామె మెల్లఁగాలేచి దీపమువెలిగించి యాదీపమునెడమ
చేతితో బట్టుకొని సేవకులెవరయినవచ్చి యున్నారని తలుపుదెఱచి
బైటిపంచపాకలోనికివచ్చెను అప్పుడచటనున్న బల్లపైనెవరోపరుండిన
ట్లుఁగానుపించినందున నామె దీపము నాబల్లసమీపమునకుఁ గొనిపోయె
ను దానివెలుతురున నామెదురించినది తనభర్తయేయని యామె తెలిసికొ
నెను అందుపై లలితమిక్కిలి దీనస్వరముతో నాయపరాధమును క్షమిం
పుము నేనిక యెన్నఁడును నిట్టియపరాధమును జేయను అని యాతనిపాద
ములకు మ్రొక్కెను ఆమెపాదములంటినవెంటనే నారాయణరావుమే
లుకొని యామెనోదార్చెను. *

గోదావరియొడ్డున తిరుగుచుండగా నారాయణరావునకుఁ గలిగినదు
ర్విచారము వివేకమువలన సద్విచారమై మరలనింటికిఁ బోవలయునను
బుద్ధిపుట్టించెను అంతనాయనగృహమునకు వచ్చి తనకుఁగోపమువచ్చినద
ని లలితకుఁ జూపవలయునని బైటనున్న బల్లమీఁదనే పరుండెను అప్పుడే
లలితవచ్చి ఆయనను గాంచి క్షమాపణవేడుకొనెను ఆదినమునుండి లలి
తతనదుస్స్వభావమును మార్చుకొనినందున మరలనెన్నఁడును వారికిట్టిక
లహము జరుగక వారు సుఖముగానుండిరి ఇందువలన వారిప్రథమకలహ
మే యంత్యకలహమయ్యెను.

భండారు అచ్చమాంబ. *